ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 15 ఏప్రిల్, 2026 | పేజీలు :08


## గౌడ విద్యార్థులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె సాయికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు బుర్ర అర్చన, మంద శివాని, జాగిరి బిందు, జాగిరి పూజ, పెరుమాండ్ల విజయ్ కుమార్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ లు వారికి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులోనూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, పూదరి మధు, బొడిగె శ్రీనివాస బొడిగె గంగరాజు, బుర్ర హరీష్, బొడిగె అనిల్, బుర్ర రవి, జాగిరి రాజేందర్ పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీహబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీహబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీహబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేక సార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి సిఇఒ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీహబ్ పనిచేస్తుందని అన్నారు. గత రెండేళ్లుగా వీహబ్ సిఇఒ సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు.టిఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలకు టిఫైబర్ చేరిందని, త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు. డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు.మహిళలు ఉత్పత్తి నాణ్యతతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి మరింత పరిజ్ఞానం అందించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ సదుపాయాలను నియోజకవర్గ స్థాయికి విస్తరించనున్నామని చెప్పారు. పెద్దపల్లి మహిళలు సహకరిస్తేనే వీహబ్ విజయవంతమవుతుందని, వారిపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో మంచి ప్యాకింగ్ ఉన్న ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నందున, ఎస్.హెచ్.జి మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు కూడా ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని సూచించారు.టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందని అన్నారు. లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీహబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణలో మొదటి స్థానం సాధించి ఇటీవల అవార్డు పొందిందని, దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ సదుపాయాలు కల్పించాలని మంత్రి కోరారు. ఓపి 200 నుంచి 1000కి పెరిగినట్టు, నెలకు 200 ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపా రు. ఇతర జిల్లాల నుంచి కూడా రోగులు పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్ ఆసుపత్రి పనుల ను వేగంగా పూర్తి చేసి, 2026 డిసెంబర్ నాటికి కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వీహబ్ మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌సి) ఉత్పత్తులకు బ్రాం డింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడంలో కూడా వీహబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు ఈ వేదిక దోహదం చేస్తుందని అన్నారు.అదేవిధంగా, ఆరు నెలల క్రితం అడవి శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన ఎఐ ల్యాబ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, తరువాత జిల్లాలోని పాఠశాలలకు విస్తరించామని తెలిపారు. ప్రస్తుతం టిఫైబర్‌తో కలిసి మంథని, రామగుండం, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు రోబోటిక్స్, ఎఐ టూల్స్‌పై సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.వచ్చే విద్యా సంవత్సరంలో మంథని, ముత్తారం మండలాల పాఠశాలల్లో ఎఐ టూల్స్‌ను పాఠ్యాంశంలో భాగంగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మంథనిలో టీవర్క్స్, పెద్దపల్లిలో టాస్క్, వీహబ్ వంటి సంస్థలు ఏర్పాటు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మరో నెలలో మంథనిలో మరో టాస్క్ కేంద్రం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని, అదే ఉత్సాహాన్ని వీహబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

## ఫైర్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు.అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను సమర్ధవంతంగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని తెలిపారు.విద్యాసంస్థలు,ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు,షాపింగ్ కాంప్లెక్స్ లు,జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో

2

## రహదారి భద్రత

## ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎఎస్‌పి చిత్తరంజన్



**ప్రజాపక్షం / రెబ్బన:** అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్ అన్నారు. జిల్లా ఎస్‌పి నితిక పంత్ ఆదేశాల మేరకు రెబ్బన మండలం గోలేటిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసులు నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎఎస్‌పి చిత్తరంజన్ మాట్లాడుతూ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. వేగ పరిమితులను అతిక్రమించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు..

## ప్రతి ఒక్కరూ పాటు పడాలి

### ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు.

2

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన యువకుడు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న మౌనిక అనే మహిళకు అత్యవసరంగా 'ఓ పాజిటివ్' రక్తం అవసరమైంది. రక్తదాత కోసం కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తుండగా, కోరుట్ల పట్టణానికి చెందిన రాచకొండ రాజవేణు సమాచారం తెలుసుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.తన స్నేహితుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయన కోరుట్ల నుండి మెట్‌పల్లికి చేరుకుని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన రాచకొండ రాజవేణును బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, Dr. ఆనంద్ బాబు,రక్తదాతల అనుసంధాన కర్తలు ఉదయ్ కుమార్, చిట్యాల మహేష్, రోగి బంధువులు,స్నేహితులు అభినందించారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నీ

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువకుల కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ తరి రామానుజం ఆధ్వర్యంలో రామాలయ క్రీడామైదానంలో జరిగిన ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో ఎన్టీఆర్ నగర్ జట్టు గాంధీనగర్ జట్టును ఓడించి విజేతగా నిలవగా,గాంధీనగర్ రన్నరప్‌గా నిలిచింది. మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్, మాజీ సింగిల్ విండో అంకతి రాజన్న, పంచాయతీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్, దేశెట్టి రాజారెడ్డి, పెంట లింబాద్రి ,రాధారపు దేవదాస్, పుప్పాల నాగేష్, క్రీడాకారులు,గ్రామ యువత పాల్గొన్నారు.

## జిల్లెల్లపల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో మంగళవారం ముత్తారం ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా సర్పంచ్ రాజేశంతో కలిసి ఎస్సై రవికుమార్ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఎస్.ఐ సూచించారు. వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణం కావద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రహదారి నిబంధనలు పాటిస్తామని, సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పెట్టుకుంటామని గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ రాజేశం ముత్తారం ఎస్సైని శాలువాతో సన్మానించారు.

## అభ్యాసోత్సవ్ లో బ్లూబెల్స్ విద్యార్థుల రాష్ట్రస్థాయి ప్రతిభ

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన 12వ అభ్యాసోత్సవ్ 2026 అవార్డు కార్యక్రమంలో బ్లూబెల్స్ హైస్కూల్ విధ్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి ఘన విజయాన్ని నమోదు చేశారు. హైదరాబాదులోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అనేక పాఠశాలల విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బ్లూబెల్స్ పాఠశాల నుంచి మొత్తం 19 మంది విధ్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా , అందులో 5 మంది విధ్యార్థులు రాష్ట్రంలో 1వ ర్యాంకు సాధించడం విశేషం. ఒకటో ర్యాంకు సాధించిన వారిలో విహారి కటుకోజ్వల (సి బ్యాట్), నిహాల్ తాటి(ఆర్ఎస్ఎం), భావగ్య మామిడి( కె సాట్), రిషినందన్ బచ్చు (కె సాట్), విహారి కటుకోజ్వల (బివివిఎస్), ఇతర విధ్యార్థులు 2వ, 3వ ర్యాంకులు




సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. ముఖ్య అతిధిలుగుఆ మాజీ చీఫ్ సెక్రటరీ ఐవైఆర్ కృష్ణారావు, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ డా.ఏవి గురువారెడ్డి, ఎంవిఎఫ్ పౌండేషన్ స్థాపకులు ప్రొఫెసర్ శాంత సిన్హాలు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా పాఠశాల చైర్మన్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

**ప్రజాపక్షం/వీణవంక:** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మల్లారెడ్డిపల్లి గ్రామానికి బ్రతుకుదెరువుకు వచ్చిన సిద్దిపేటకు చెందిన బోళ్లు తయారీ చేసుకునేవారు ఎండి హైమద్ జరీనా, ఎండి తాజ్ మౌలానా రెండు నిరుపేద కుటుంబాలకు 50 కిలోల బియ్యం వితరణ చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బండారి సందీప్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లేర్ల



కిరణ్ గుప్తా, 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, ఫౌండేషన్ సభ్యులు దూలం కనుకయ్య, సంది చంద్రారెడ్డి, ముద్దసాని కొమురయ్య, గోనెల మురళి, తాటిపల్లి అజయ్, కర్రె స్వామి, విశ్వకర్మ సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు బండారి అనిల్, ఫౌండేషన్ సభ్యులు కర్రె హర్షవర్ధన్, దూలం చరణ్, లక్కెపురం సన్నీ, అర్సం శ్రీరాం తదితరులున్నారు.

## పాత్రికేయుడి కుటుంబానికి అండగా ఉంటాం

### టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆద్వర్యంలో రూ.41 వేలు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చొప్పదండి:** ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే ఐజెయు) జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా అధ్యక్షుడు యూనియన్ సభ్యులతో కలిసి చొప్పదండి పట్టణంలోని శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి యూనియన్ తరపున రూ.10 వేలు, జిల్లా పాత్రికేయుల నుంచి సేకరించిన రూ.31లు మొత్తం రూ.41 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సంధర్భంగా టియుడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగానికి శేఖర్ సేవలందించి గుండెపోటుతో మరణించడం పత్రికా



రంగానికి తీరని లోటు అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శేఖర్ టియుడబ్ల్యూజే ఐజేయు సంఘానికి ఎనలేని సేవ చేశాడని అన్నారు. సంఘం నుంచి పాత్రికేయున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, పాత్రికేయులు బొడిగె వెంకటేష్, కందులు, స్కైలాబ్ తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల ఆరోగ్యానికి పరిరక్షించే ఉద్దేశంతో ,జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రతను తగ్గించుకోవడానికి ప్రజలకు తాగునీరు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.వేసవి దృష్ట్యా మండల కేంద్రానికి పలు గ్రామాల నుంచి అవసరం కోసం బయటికి వచ్చే ప్రయాణికులు ప్రజలు వ్యాపారస్తులకు బాటసారులకు,కూలీలకు దప్పిక నుండి ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్,మధు,చందు, కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పాల్గొన్నారు.

## ఒకే సంస్థ ఒకేరూల్ అమలు చేయాలి

### ఆర్టిజన్,అన్మాన్ ల ఏడవ రోజు సమ్మె

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఒకే సంస్థ ఒకే రూల్ అమలు చేయాలని కోరుతూటివిఎఈ జెఎసి లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ లో అర్టిజన్, అన్మాన్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మె మంగళవారం ఏడవ రోజు సమ్మె కొనసాగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా సమ్మె శిబిరంలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం రానందున. పటణం లో ప్రదాన రహదారి పైన శాంతియుత ర్యాలీ చేశారు. స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించి, చిత్రపటానికి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.రాజ్యాంగంలో ఉండే విధంగా మాకు ఒకే సంస్థ ఒకేరుల్ ఉండాలని ప్రస్తుతం ఉన్న రాజ్యాంగబద్ధంగా మాకు ఎపి ఎస్ ఈ బి రూల్స్ అమలు కావాలని ప్రభుత్వాన్ని, యజమానియాన్ని కోరారు.

## రక్తదానం శిబిరంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అబాది జమ్మికుంట లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బ్లడ్ డొనేట్ చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు పట్టణ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ మైస శిరీష రవి, కోలుగురి సురంజన్, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, అజయ్ రావు, భోగం వెంకటేష్, జక్కే రవీందర్, శివ, శ్రీకాంత్, చింటూ పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లనే దేశం పటిష్టంగా ఉంది మాజీ ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే భారతదేశం ఇంత పటిష్టంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మ ణ్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ లు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్, శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్ ఇంచార్జి చుక్క శ్రీనివాస్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర మైనార్టీ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, విధ్యార్థి అధ్యక్షుడు బొంకూరి మోహన్, గడ్డం నాగరాజు, వివిధ డివిజన్‌ల అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, ఆర్ రవి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నయీం, అన్వేష్, దినేష్, లున్నారు.

## మల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు వద్దు స్టీల్ ప్లేట్లు ముద్దు అనే బృహత్తర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,తదితరులున్నారు.

## ఇంటర్ ప్రథమ ర్యాంక్ విద్యార్థినికి సన్మానం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఇటీవలే విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రేగుంట గ్రామానికి చెందిన ఉజ్మా బైపీసీ విభాగంలో రాష్ట్ర ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉజ్మాను పాలకవర్గ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాయుపుత్ర యూత్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులున్నారు.

## మెట్‌పల్లికి అదనపు కోర్టుల కోసం బార్ అసోసియేషన్ వినతి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం హైకోర్టు న్యాయమూర్తులను కలసి వివిధ వినతిపత్రాలు సమర్పించారు.మొదటగా జగిత్యాల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి యార రేణుకను కలసి శాలువాతో సన్మానించారు. అనంతరం మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు.తదుపరి హైకోర్టు న్యాయమూర్తులు జువ్వాడి శ్రీదేవి, పుల్లా కార్తీక్, ఈ.వి. వేణుగోపాల్, రిజిస్ట్రార్ జనరల్ జి. గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ టీ. రజనీకాంత్ రెడ్డిలను కలసి మెట్‌పల్లిలో అదనపు న్యాయస్థానాల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు ఎం. సుమలత, జాయింట్ సెక్రటరీ ఎం.నర్సయ్య, హైకోర్టు న్యాయవాదులు కమటాల వేణు మాధవ్, అల్లూరి దివాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణ పరిధిలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూప శిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విధ్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి వారి ఆశయ సాధన యువత ముందుకు కొనగలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, జావేద్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ బిజెపి సిపిఐ సిపిఎం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**కొత్తపల్లి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మంగళవారం కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. కార్పోరేటర్లు ఆకుల నర్మద, పడాల శ్రీజ అజయ్, నాయకులు గసికంటి కుమార్, వేల్పుల వెంకటేష్, గండి గణేష్, గండి శ్యామ్, మేడి అంజయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**వీణవంక:** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రజిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ అర్సం శ్రీనివాస్, మోరె వసంత శ్రీనివాస్, కనకం సుజాత కృష్ణ, కర్రె నాని, తడిగొప్పుల భవాని కుమారస్వామి, కిన్నెర మల్లేష్, ప్రశాంత్, యువకులు , వివిధ సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



**ముత్తారం :** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని గ్రామ గ్రామాన ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని దళితవాడలోని కమ్యూనిటీ హాల్ వద్ద దళిత కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ సూదటి రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు తోపాటు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ముత్తారం, హరిపురం, సీతంపల్లి, ఖమ్మంపల్లి తోపాటు తదితర గ్రామాల్లో గ్రామంలోని అంబేద్కర్ పారుపల్లి గ్రామ శివారులోని ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న బాబా సాహెబ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు తో పాటు ఆయా గ్రామాల సర్పంచుల తో పాటు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మంథని :** మంథనిమండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సమాజంలోని అసమానతలను, వివక్షను నిర్మూలించడానికి అంబేద్కర్ గారు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన అవకాశాలు కల్పించి, నవభారత నిర్మాణానికి ఆయన బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కన్నాల ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మధుకర్, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, వంగల కీర్తన, రామగిరి సంపత్, కావటి రజిత, పర్శవేనా అనిల్ పాల్గొన్నారు. అలాగే ఆశా వర్కర్ పుష్ప, గ్రామస్తులు గాదే సంజీవరెడ్డి, కావటి సందీప్, కావటి సమ్మయ్య, పొయ్యల శేఖర్, శ్రీనివాస్, సుధాకర్ మరి యు శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


**ఎల్లారెడ్డిపేట:** దళితుల దేవుడుగా అంబేద్కర్ అభివర్ణించే భీమ్‌రావు బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో కులమతాలకు అతీతంగా రాజకీయ నాయకులు,అధికారులు,ప్రజలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.రాజన్నపేటలో బీజేపి జిల్లా అద్యక్షులు రెడ్డబోయిన గోపి నివాళులు అర్పించారు.విద్య ఒక్కటే సమాజాన్ని మార్చుతుందని,ఆయన నమ్మిన అలోచన విధానం మనకు మంచి గుర్తింపు తీసుకురావడానికి కారణమని ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్ అన్నారు.బొప్పాపురం సభలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.అంతే కాకుండా ప్రపంచమేధావిగా గుర్తింపబడ్డారని గుర్తుచేశారు. ముస్లీం మైనార్టీ కమిటి అద్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు తెలిపారు.మండల సర్పంచ్ ఎలుగందుల నర్సింహులు,గ్రామ ముస్లీం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో రెడ్డి సంఘం జిల్లా అద్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు.గొల్లపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కొండరమేశ్‌గౌడ్ జయంతి ఉత్సవాలను చేసి ప్రపంచ మేధావిని కొనియాడారు.అంబేద్కర్ జయంతి సంధర్బంగా అన్ని వర్గాల నాయకులు కేక్‌ను కట్‌చేశారు.రాజ్యాంగం ద్వార స్వేచ్ఛ.సమానత్వం,అసమానతలను తొలగించే విధంగా చేశారన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ సబేరాబేగం గౌస్,మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అద్యక్షులు ఖానపురం లక్ష్మ ణ్‌మాదిగ,ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి,ఇల్లెందుల గీతాంజలిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దొమ్మాట నర్సయ్య,అందె సుభాష్,బండారిబాల్రెడ్డి,డీలర్‌బాబా,చాంద్ మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు తెలిపారు.

**మెట్‌పల్లి :** అంబేద్కర్ జయంతి సందర్భంగా మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరివాడైన అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ దేశానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు ఎం. సుమలతతో పాటు న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, బర్ల లక్ష్మ ణ్, బద్దం లక్ష్మి రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ,ఎలాల మధుసూదన్ రెడ్డి, కాజీపేట స్రవంతి, ఆకుల మానస,ఎం. నర్సయ్య, బిగుల్లా శంకర్, నయీమ్, శెట్టి రాజేష్,రాంపల్లి జగన్, ఓగులపు శేఖర్, జేడి సుధాకర్, బర్ల సంతోష్, పడిగేల శ్రీనివాస్, నీరటి రమణ, కోల అశోక్, రాజశేఖర్, సత్యనారాయణ, నవీన్, సంజయ్,తదితరులు పాల్గొన్నారు.




**మెట్‌పల్లి :** మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అందించిన మహానుభావుడని అన్నారు. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను కల్పించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అమూల్యమని తెలిపారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ సందేశం నేటికీ ప్రాసంగికమని పేర్కొంటూ, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలను తొలగించి సమగ్ర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నల్ల వెంకటేష్, రాజన్న,కోరుట్ల రాజ్,జోగినిపల్లి రవితేజ, వాజిద్ బేగ్, జాపిరి పవన్ కళ్యాణ్, మోతే శ్రీకాంత్, ఎక్కల్ ధనుష్, శ్రీకర్, జాపిరి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** రాజ్యాంగ నిర్మాత ,భారతరత్న బాబా సాహెబ్



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లి ,తిరుమలాపూర్,చిల్వాకోడూర్,చందోలి,శ్రీరాములపల్లి,బొంకూర్, రాఘవపట్నం ,లక్ష్మి పూర్ ,దమ్మన్నపేట ,వెంగలాపూర్ ,మల్లన్న పేట ,గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు దళిత సంఘాల నాయకులు గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్ లు ,వార్డు సభ్యులు కార్యదర్శులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ,గోవిందపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలు గుర్తు చేస్తూ దళిత బహుజనల కోసం దళిత బహుజన కోసం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహిళల కోసం వారు చేసిన త్యాగాలను గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

**సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పెంబట్ల గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయితీ ఆవరణలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సర్పంచ్ కొలపాక రాధ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ లేని భారతదేశాన్ని ఊహించలేమని పేర్కొన్నారు. పేదరికంలో పుట్టి, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివిన అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం అందించారని కొనియాడారు. ఆయన సూచించిన మార్గం వల్లే దేశం దేశానికి సమైక్యంగా ఉందని ఉన్నారు. సమాజంలోని అసమానతలు తొలగించడంలో ఆయన పాత్ర వెలకట్టలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వహిదుద్దీన్, ఎంపిడివో సలీం, ఎస్సై గీత, సర్పంచ్ అరుణ శేఖర్, అంబేద్కర్ మండల అధ్యక్షుడు పూదురి శోభన్, ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల అధ్యక్షులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**జగిత్యాల టౌన్ :** దేశ వ్యాప్తంగా పెరుగుతున్న మనువాద భావజాలనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడి లౌకిక భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే బాబా సాహెబ్ కు ఘనమైన నివాళి అని లెల్లెల బాలకృష్ణ జగిత్యాల జిల్లా ఇంచార్జ్, సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్కొన్నారు.మంగళవారం DR బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని బాంబే షాపింగ్ మాల్ వెనకాల ఉన్న ప్రజాసంఘాల జిల్లా ఆఫీసులో అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ...బాబాసాహెబ్ ఆలోచనలకూ విరుద్దంగా కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేలా దాని స్థానంలో మనువాద రాజ్యాంగం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే రాజ్యాంగ వ్యవస్థలను, దాని పునాదులను మార్చే ప్రయత్నం చేస్తుందని దేశాన్ని మత ఆధారంగా విభజిస్తుందని అన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలపై దాడులు పెరిగాయాని ప్రభుత్వ NCRT నివేదికలు చుస్తే అర్థం అవుతుందని అన్నారు. రిజర్వేషన్ ను తొలిగించేందుకు దానిని బలహీన పర్చేలా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేట్ కరణ, సంక్షేమ రంగం నుండి తప్పుకునేలా వ్యవహారిస్తుందని తెలిపారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించడం, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఇందూరి సులోచన, హమాలి వర్కర్స్, యూనియన్ నాయకులు వీరేందర్ శ్రీనివాస్,తిరుపతి, పాల్గొన్నారు.

**జగిత్యాల రూరల్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంపొలాస కళాశాలలో డా బి.ర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.నీరజ ప్రభాకర్ భారత రత్న డా బి.ర్.అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ గొప్ప వ్యక్తిత్వం, భారత రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి, దేశ అభివృద్ధికి అందించిన విశేష సేవలు, సమాజంలో అస్పృశ్యతను పారద్రోలడానికి వారు చేసిన పోరాటాలు, కృషి గురించి విద్యార్థులకు ఆమె వివరంగా వివరించారు.అంబేద్కర్ సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో అపార కృషి చేసిన మహనీయుడని, విద్యతోనే సమాజంలో సమానత్వం సాధించగలమని, భారత రాజ్యంగం గురించి విద్యార్థులు అందరు తెలుసుకోవాలని,జీవితం యువతకు ఆదర్శప్రాయమని కళాశాల అసోసియేట్ డీన్ డా.నీరజ ప్రభాకర్ తెలిపారు.

## వరల్డ్ నాలెడ్జ్ డే: సామాజిక విప్లవకారుడు బాబాసాహెబ్



**ప్రజాపక్షం/నేరడిగొండ:** మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గాజుల నరేష్ ఆధ్వర్యంలో 'వరల్డ్ నాలెడ్జ్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ కల్పించినరిజర్వేషన్ల వల్లే తాను ఈ రోజు ఎమ్మెల్యేగా ఉన్నానని అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా బాబా సాహెబ్ జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని ఆడే గజేందర్ అన్నారు. వేల పుస్తకాలు చదివిన అంబేద్కర్, సమాజాన్ని లోతుగా అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రచించారని, ఆయన కల్పించిన ఓటు హక్కు వల్లే ప్రజలు తమ నాయకుడిని తామే ఎన్నుకునే అవకాశం కలిగిందని కొనియాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కా మహేందర్, గాజుల శ్రీకాంత్, రాథోడ్ సజన్, పండరి, సయ్యద్ జాహిర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని గుత్పాల గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మి బాయి, ఉపసర్పంచ్ లింగంపల్లి రమ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భరంగా వారు మాట్లడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు




**ప్రజాపక్షం/తలమడుగు:** చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కజ్జర్ల సర్పంచ్ ఎల్మా నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామ పంచాయతీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అగ్గిమల్ల గంగన్న, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఎడపలిఎడపల్లి :** మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు జాన్కంపేట్ గ్రామంలో దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు సాటాపూర్ గేట్ వద్ద మండల దళిత బహుజన సంఘాల నాయకులు ఎస్సై రమ, తహసీల్దార్ దత్తాత్రి తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు దళిత బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం నడవాలని, అలాగే ఆయన ఆశయాలను మనం నిలబెట్టాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పాటు పడాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో దళిత సంఘాల ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అంబేద్కర్ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిర్యాని :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, సమానత్వం, విద్య, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు అపారమని నేతకాని మండల అధ్యక్షుడు దుర్గం రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాజయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో అంబేద్కర్ చెరగని ముద్ర వేశారని, తన మేధాశక్తితో రాజ్యాంగాన్ని రచించి ఎస్సి, ఎస్టి, బిసి తదితర వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించారని వివరించారు. సామాజిక అసమానతల తొలగింపునకు కృషి చేస్తూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను సమాజానికి అందించారని తెలిపారు. అనేక అవమానాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన ఆయన మన దేశంలో జన్మించడం గర్వకారణమన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / మంచిర్యాల :** అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో, మతానికో చెందిన వారు కాదని, భారత దేశ ప్రజలందరి నాయకుడని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని సాయికుంట బాలుర ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీడనకు, దోపిడీకి గురైన అణగారిన వర్గాల విముక్తి కోసం అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల కంటే గొప్పదైన రాజ్యాంగాన్ని అందించి కార్మికులు, మహిళలు, అట్టడుగు వర్గాలకు అనేక హక్కులు కల్పించారని వివరించారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని చదువుల్లో రాణించాలని, తద్వారా తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 175 జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సన్పూర్ సమీకృత జిల్లా కార్యాలయ భవనాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిపి ఎ.భాస్కర్, అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, ఇంచార్జి ఇల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత , దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ, అంబేద్కర్ విశ్వ మానవతావాది అని అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదని సకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు , పాటలు, నాటకాలు అందరిని అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు ఈ సందర్భంకా కలెక్టర్ అందజేశారు.



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్, దొన్‌పాల్, సుంకెట్, గాండ్లపేట్, దొన్కల్, ధర్మోర, శెట్పల్లి, పాలెం, తిమ్మాపూర్ గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ బోగా ఆనంద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అనేక మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారు

**ప్రజాపక్షం/పెంచికలపేట్:** అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని పెంచికలపేట్ ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రహదారి భద్రత, అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని కోరారు. వేగ పరిమితులు అతిక్రమించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నిర్లక్ష్య చర్యలే ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కాసిపేట:** దేశ చరిత్రలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెరగని ముద్ర వేశారని, ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు అందుతున్నాయంటే అది ఆయన సాధించిన కృషి ఫలితమేనని కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ సమానత్వం, విద్య, న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఇదే సమయంలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని హెచ్చరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పలు గ్రామాల్లో కూడా జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో మంగళవారం మహనీయులైన భారత ముద్దుబిడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన జయంతిని పురస్కరించుకుని మహనీయులు గౌతమ బుద్ధుడు,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మండల కేంద్రమైన ముధోల్‌లోని బుద్దనగర్,యశ్వంత్ నగర్,అంబేద్కర్ నగర్,అశోక్ నగర్,నాగార్జున నగర్,నాక్షన్ నగర్ లలో సైతం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ బహుజనుల కోసం చేసిన పోరాటం మరువలేనిదని వారు చేసిన సేవలను గుర్తుచేశారు.ప్రపంచ మహానేతల్లో ఒకరిగా ఆయన పేరు సైతం ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయేలా ఆయన నిరుపేదల కోసం చేసిన ఎన్నో గొప్ప కార్యాలు లిఖించబడ్డాయన్నారు.జీవితమంతా బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని నిరంతరం పోరాడారు.అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.మండల కేంద్రమైన బుద్ధనగర్ లో ప్రత్యేకంగా మహిళలు పంచశీలను ఆచరించి అంబేద్కర్,బుద్ధుని జీవిత చరిత్రపై పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షబానా బేగాం ఇజాజోద్దీన్,ఉప సర్పంచ్ లావణ్య సాయి,గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీఖాన్,విడిసి అధ్యక్షుడు విఠల్,బీజేపీ మండల అధ్యక్షుడు పోతన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ రాథోడ్,స్థానికులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తలమడుగు:** రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పండాయతీల్లో, దళిత బహుజన సంఘాల ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహోన్నత విలువలను రాజ్యాంగంలో ప్రతిష్ఠించి, అణగారిన వర్గాల విముక్తికి అంబేద్కర్ జీవితాంతం పోరాడారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి శాశ్వత దిక్సూచి అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయాలనున ఆచరణలో పెట్టడం, సామాజిక న్యాయం సాకారం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవన్న, నేతుల గంగన్న, నారాయణ, శేఖర్, శ్రీనివాస్, ప్రేమేందర్, ప్రశాంత్, రూపేందర్, నవీన్, అభిలాష్, పరుషోత్తం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల ఆలస్య నియామకమే వైఫల్యానికి కారణం

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలం బలగాలలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (ట్రైమైస్) ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలు తగ్గడానికి అధ్యాపకుల నియామకంలో జరిగిన ఆలస్యమే ప్రధాన కారణమని కళాశాల సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ ఇచ్చి జనవరి నెలాఖరులో అధ్యాపకులను నియమించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధన అందలేదని వివరించారు. ముఖ్యంగా అర్థశాస్త్ర సబ్జెక్టుకు ఇప్పటి వరకు అధ్యాపకుడు లేకపోవడం ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. ఇది అధ్యాపకుల తప్పిదం లేదా పర్యవేక్షణ లోపం కాదని, విద్యా సంవత్సరం చివరలో నియామకాలు చేపట్టడమే ఇందుకు కారణమని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం కూడా అర్థశాస్త్ర అధ్యాపకుడు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో వినోద్, శ్రీనివాస్, హేమ రాజ్, నాజియా, దేవయాని ఉన్నారు.

# మాలి కులస్తుల హక్కుల కోసం పోరాడాలి

**ప్రజాపక్షం/చింతలమానేపల్లి/కౌటాల :** మాలి కులస్తుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ పిలుపునిచ్చారు. చింతలమానేపల్లి మండల కేంద్రంలో మాలి కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి నూతన అధ్యక్షులను నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కులస్తులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సత్తా చాటిన విశ్వశాంతి విద్యార్థులు

ప్రజాపక్షం / గజ్వేల్

రాష్ట్రస్థాయి గ్లోబల్ ఒలంపియాడ్ ఐఐటి పరీక్షల్లో నెంటూర్ విశ్వశాంతి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అభ్యాస అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అభ్యాసోత్సవ్ పోటీ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరచిన 16 మంది విద్యార్థులు బహుమతులు దక్కించుకున్నారు. మంగళవారం భారతీయ విద్యా భవన్ లో బహుమతి ప్రధానోత్సవం జరగగా, ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి కృష్ణారావు, మాజీ ఐపీఎస్ అధికారి అరవింద్ రావు, కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గురువారెడ్డి తదితర ప్రముఖుల చేతుల మీదుగా వారు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దయాకర్, శ్రీమతి దేవి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ చాటాలని వారు ఆకాంక్షించారు.

# మహిళా భద్రతలో జాతీయ స్థాయి గుర్తింపు

## ఎస్పీ జానకి షర్మిలపై ప్రశంసల జల్లు..



**ప్రజాపక్షం/నిర్మల్ :** మహిళల రక్షణ,భద్రతే ప్రధాన లక్ష్యంగా నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ''పోలీస్ అక్క'' కార్యక్రమం నేడు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని,జాతీయస్థాయిలో నిర్మల్ జిల్లాలకు గుర్తింపు తేవడంతో జిల్లా ఎస్పీ జానకీ షర్మిలను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కొనియాడారు.ఈ వినూత్న కార్యక్రమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడమే కాకుండా,అత్యున్నతమైన 'స్కాచ్ అవార్డు' దక్కడం మన రాష్ట్ర పోలీసు శాఖకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకీ షర్మిల చూపిన అంకితభావాన్ని,ఆమె చేసిన విశేష కృషిని డీజీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు.నిర్మల్ జిల్లాలో విజయవంతమైన ఈ 'పోలీస్ అక్క' విధానాన్ని త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు.సమాజంలో మహిళలు ఇంకా ఎంతో ఎదగాల్సిన అవసరం ఉందని,వారి పురోగతికి భద్రత అనేది పునాది వంటిదని డీజీపీ అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యంగా పోలీస్ విభాగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన వివరించారు.సివిల్ పోలీస్ విభాగంలో 33 శాతం,ఏఆర్ విభాగంలో 20 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా శాఖ పనితీరులో విప్లవాత్మక మార్పులు వచ్చాయని,ప్రస్తుతం రాష్ట్రంలోని టీజీపీఏ,ఏసీబి,సీఐడీ వంటి అత్యంత కీలకమైన విభాగాలకు మహిళా అధిదకారులే నాయకత్వం వహిస్తూ అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారని కొనియాడారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలోని మహిళలు,విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిస్కరించడంలో పోలీస్ అక్క ఒక కొండంత భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు.సాధారణంగా పురుష పోలీసుల వద్దకు వెళ్లి తమ వ్యక్తిగత లేదా సున్నితమైన సమస్యలను చెప్పుకోవడానికి గ్రామీణ మహిళలు వెనుకాడతారని,అటువంటి తరుణంలో మహిళా పోలీసులే నేరుగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి వారిని కలవడం వల్ల పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందని వివరించారు.ఈ విధానం ద్వారా బాధితులు తమ సమస్యలను స్వేచ్ఛగా పంచుకునే వీలు కలుగుతుందని,ఇది మహిళా సాధికారతకు నిజమైన నిదర్శనమని డీజీపీ స్పష్టం చేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు బైంసా పోలీస్ ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.పోలీసులు చేపడుతున్న ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమాలను ప్రజలోకి సమర్తవంతంగా తీసుకెళ్తున్న మీడియా ప్రతినిధలకు ఈ సందర్భంగా అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళా భద్రతలో నిర్మల్ పోలీస్ సరికొత్త రికార్డు : డిజిపి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలో మహిళలు,చిన్నారుల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న వినూత్న చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కొనియాడారు.మంగళవారం నిర్మల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'భరోసా' కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ,బాదితులకు సత్వర న్యాయం,వైద్యం,కౌన్సెలింగ్ ఒకే గొడుగు కింద అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.బాధితులకు నైతిక స్థైర్యాన్ని కల్పిస్తూ,వారు సమాజయంలో ఆత్మగౌరవంతో బతికేలా పోలీస్ యంతారంగం భరోసా ఇవ్వాలని సూచించారు.అనంతరం అక్కడ ఆశ్రయం పొందుతును బాధితులతో ఆయన నేరుగా ముచ్చటించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.**నారీ శక్తి..సాహసానికి ప్రతిరూపం..**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో మహిళ పోలీసులు పోషిస్తున్న పాత్రను డీజీపీ ప్రత్యేకంగాఅభినందించారు. ముఖ్యంగా నారీ శక్తి, బృందాల ద్వారా మహిళా కానిస్టేబుళ్లు పెట్రో కార్లలో గస్తీ నిర్వహిస్తూ అత్యవసర సమయాల్లో వేగంగా స్పందిస్తున్న తీరును ప్రశంసించారు.ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వారిని కాపాడటం,తప్పిపోయిన చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడం వంటి సాహసోపేతమైన పనులు చేసిన మహిళా కానిస్టేబుళ్లకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేవారు. క్షేత్రస్థాయిలో మహిళా పోలీసులు పురుషులతో సమానంగా విధులను నిర్వర్తిస్తూ,నారీ శక్తి అనే పదానికి నిజమైన అర్థాన్ని ఇస్తున్నారని ఆయన కొనియాడారు.అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన 'పోలీస్ అక్క'నిర్మల్ జిల్లా పోలీసుల వినూత్న ప్రయోగం పోలీస్ అక్క కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కాచ్ అవార్డు దక్కడంపై డీజీపీ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళా పోలీసులు ప్రతి నెలా కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినుల మధ్య ఉంటూ వారికి గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ సైబర్ క్రైమ్, ఆత్మరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు.

**అధికారుల సమన్వయంతోనే సాధ్యం..**

జిల్లాలో పోలీస్ యంత్రాంగం ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ మహిళా సాధికారతకు,భద్రతకు పెద్దపీట వేస్తుండటంపై డీజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఆధునిక సాంకేతికతను జోడించి నేరాల నియంత్రణలో నిర్మల్ జిల్లా పోలీసులు చూపుతున్నా చొరవను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,ఏఎస్పీ సాయికిరణ్,బైంసా ఏఎస్పీ రాజేష్ మీనాన్,సిఐలు,ఎస్ఐలు,ఇతర ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి–ఉజ్వల భవిష్యత్తును పొందండి

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సర ప్రవేశాల ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది.పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాల వైపు మళ్లించే లక్ష్యంతో ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ అధ్యాపకులను నాలుగు ప్రత్యేక బృందాలుగా విభజించి మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం అధ్యాపక బృందం కాల్వ తండాలో పర్యటించి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు లభించే ప్రయోజనాలను,నూతనంగా ప్రవేశపెట్టిన వసతులను వారికి విపులంగా వివరించారు. కళాశాలలో ఎంపీసీ. బైపీసీ, సీఈసీ, ఏ అండ్ టీ వంటి ప్రధాన గ్రూపుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని,గ్రామీణ విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది నుండి ప్రభుత్వం ఉచిత మధ్యాహ్నభోజన్న పథకాన్ని అమలు చేయనుందని అధ్యాపకులు వెల్లడించారు.నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలైన నీట్, జేఈఈ, ఎ స్సెట్ వంటి వాటిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా ఆధ్వర్యంలో ఉచిత డిజిటల్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.దీని కోసం కళాశాలలో అత్యాధునిక ఇంటరాక్టివ్ డిస్ప్లే ప్యానెళ్లను ఏర్పాటు చేసి డిజిటల్ బోధనను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.ద్వితీయ సంవత్సరంలో 93 శాతం,ప్రథమ సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రైవేటవ కళాశాలలకు దీటుగా ఫలితాలను రాబట్టినట్లుల అధ్యాపకులు సగర్వంగా వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కళాశాల ఏజీఎంసీ రామారావుతో పాటు అధ్యాపకులు శోభన్ బాబు,జైపాల్ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/జన్నారం :** ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, ప్రమాదాల నివారణకు మార్గనిర్దేశం చేయడమే అగ్నిమాపక వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. జన్నారం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర స్థితిలో స్పందించే విధానంపై పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్నిమాపక పరికరాల వినియోగంపై సిబ్బంది ద్వారా ప్రత్యక్ష ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబై డాక్ యార్డులో జరిగిన భారీ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు. వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం అగ్నిమాపక కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్ అప్పల జలపతి, వార్డ్ మెంబర్లు రజాక్, మోషన్, ఈవో రాహుల్, సిబ్బంది సతీష్, రవీందర్ రెడ్డి, చంద్రయ్య, వినోద్, ప్రశాంత్, శ్రీకాంత్, శివకృష్ణ, ఉదయ్ కిరణ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప విషుపూజ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం విషుపూజా కార్యక్రమాన్ని అత్యంత వైబవంగా నిర్వహించారు.గత 16 సంవత్సరాలుగా ఇక్కడ విషు పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తోంది.ఈ ఏడాది కూడా ఉదయం అయ్యప్ప స్వామి చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం,మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ వేడుకలకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఎస్‌పీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు అన్న దాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత 16 ఏళ్లుగా అయ్యప్ప సేవాసమితి వారు విషు పూజను నిర్వహిస్తు స్థానికులను భక్తి మార్గంలో నడిపించడం అభినందనీయమని కొనియాడారు. కేవలం భక్తి భావానికి పరిమితం కాకుండా,సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రాజు, ఆకుల రామకృష్ణతో పాటు అయ్యప్ప సేవాసమితి సభ్యులు బద్రి శ్రీనివాస్,సాధం ఆనంద్, పూదారి జనార్ధన్, మేడరం ప్రదీప్, కోటగిరి శ్రీధర్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలతోనే నగరం పరిశుభ్రం

## పారిశుద్ధ్య కార్మికుల కాళ్ళు కడిగి సన్మానించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్...

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిశుభ్రంగా ఉందంటే పారిశుద్ధ్య కార్మికులు సేవలు అందించడమే కారణమని వారి సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మంగళవారం పారిశుద్ధ్య కార్మికులక కాళ్ళు కడిగి వారిని ఘనంగా సత్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స థ్ధనిక ఏకలవ్య ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ బిజెపి నాయకులతో కలిసి నగరంలోని పారిశుద్ధ కార్మికుల కాళ్ళు కడిగి వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రతి రోజు కార్పోరేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుతూ విస్తృత సేవలు అందిస్తున్న కార్మికులను గుర్తించి వారిని అంబేద్కర్ జయంతి రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోది స్పూర్తితో సత్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నుండి రాత్రి వ రకు వారి ఆరోగ్యాన్ని పనంగా లాంటి విపత్తు వచ్చినా కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, కస్తూరి నాగరాజు, బొట్ల అనిత, ఆకుల అశోక్‌వర్ధన్, జయరామరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** నిజామాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలకు, బారత రాజ్యాంగ నిర్మాతగా వారు పోషించిన పాత్రను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ అదనపు డిఎంఇ ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ డాక్టర్ బి.వి. నాగమోహన్ రావు, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్, రమాదేవి అసిస్టెంట్ డైరెక్టర్, పెద్దోల్ల నాగరాజు, అడ్మిన్ సూపరింటెండెంట్ ప్రభుత్వ వైద్య కళాశాల పరిపాలన సిబ్బంది, అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పారిశుద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ముప్కాల్ :**



మండలంలోని బస్సాపూర్ గ్రామంలో మాతృ హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి ఘననివాళులర్పించామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, పేద కార్మికులకు పెద్ద ఎత్తున అన్నదానంచేశామన్నారు. కార్యక్రమంలో భూమేశ్వర్, మారుతి, నర్సాగౌడ్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్:** అంబేడ్కర్ అందరివాడని, ప్రతి ఊరిలో బడులు, బలహీనుల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహం ఉండాల్సిందేనని యువకులు నల్లూరి నర్సయ్య, తెడ్డు భాస్కర్, విఠల్, సాయికుమార్ అన్నారు. మంగళవారం ధర్పల్లి మండలం వాడీ గ్మామంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి, ఎస్సీ కాలనీ నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ చిత్రపటానికి పాలాబిషేకం చేసి నివాళులర్పించామన్నారు. కార్యక్రమంలో బాబన్న, దశరథ్, సుభాష్, నరేందర్, బాల్‌రాజ్, సాయిలు, సాయిరాం, , రాజేష్, దిలీప్, మహిళలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సీపీఐ, ఎఐటియుసిల ఆధ్వర్యంలో పూలాంగ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి సుధాకర్, ఓమయ్య, భూమయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, సఖి, సురేష్, రఘురాంనాయక్, చక్రపాణి, హన్మాండ్లు, గోవర్ధన్, భానుచందర్, బాలాజీ, నాగరాజు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**



బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించినట్లు అధ్యక్షులు ఖండే కాంతయ్య తెలిపారు. గొప్ప దర్శనికత ప్రదర్శించిన మహానీయుడు అంబేడ్కర్ అని, రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ హక్కుల అనుభవిస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావలన్నారు. కార్యక్రమంలో లతా నర్సయ్య, కమీషనర్ గంగాధర్, గణేష్, నవీన్, రవీందర్, భూమన్న, దేవదాసు, బాలయ్య, ఈశ్వర్, సునీల్, అనిల్, సంపత్, రాహుల్, రవీందర్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం

## ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ..డిజిపి శివధర్ రెడ్డి..




**ప్రజాపక్షం/సోన్ :** నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు.డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తిప అవగాహన కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరూ హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ పోత్సహించరాదని హెచ్చరించారు.రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని,ఇది ఆందోళనకరమని అన్నా రు. ప్రతి గ్రామరంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి,అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడు రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎస్పీ జానకీ షర్మిల మాటాడుతూ,గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొవడమే కాకుండా,ఇతరులు కూడా తెలియజేయాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,అదనపు ఎస్పీలు రాజేష్ మీనా,సాయికిరణ్,డిపిఓ శ్రీనివాస్,డిఎంహెచ్ఓ రాజేందర్,ఎంవిఐ మహేంధర్,సర్పంచ్ వనజ,అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కరువు



**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలం సరండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రస్తుతం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాల్సిన విద్యా నిలయం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అస్తవ్యస్తంగా తయారైంది. మౌలిక సదుపాయాల కొరత, అపరిశుభ్రత, భద్రతా లేమి విద్యార్థుల విద్యాభ్యాసానికి శాపంగా మారాయి.

**ప్రమాదకరంగా పాఠశాల ప్రాంగణం**

పాఠశాల ఆవరణలో నెలలుగా నిల్వ ఉన్న నీటి మడుగు చిన్నారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించింది. చిన్నపిల్లలు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఆ మడుగులో పడిపోయే అవకాశం ఉందని తల్లిదండ్రులు వణుకుతున్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు జారి పడిన సంఘటనలు ఉన్నప్పటికీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కుళ్ళిపోయిన నీటి నుంచి వస్తున్న దుర్వాసన, విపరీతంగా పెరుగుతున్న దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది.

**అధ్వానంగా కనీస సౌకర్యాలు**

పాఠశాలలో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, తాగునీరు వంటివి మృగ్యమయ్యాయి. ఉన్న మరుగుదొడ్లు అపరిశుభ్రత వల్ల ఉపయోగించడానికి వీల్లేకుండా తయారయ్యాయి. దీనివల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఇది వారి హాజరుపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. తాగునీటి వసతి లేక విద్యార్థులు దాహంతో అలమటిస్తున్నారు. పాఠశాల పరిసరాలు చెత్తతో నిండిపోయి విద్యార్థుల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారింది.

**అభివృద్ధి చేయాలి.. వార్డు సభ్యులు**

ఈ పరిస్థితులపై 3వ వార్డు సభ్యులు పెట్కులే విజయ్, 4వ వార్డు సభ్యురాలు మొహార్లే మహేశ్వరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారు పాఠశాలను పరిశీలించి మాట్లాడుతూ.. చిన్నారుల భద్రతను గాలికొదిలేయడం సరికాదని అధికారులను హెచ్చరించారు. వెంటనే నీటి మడుగును తొలగించి, పాఠశాల ప్రాంగణాన్ని సమతలీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మరుగుదొడ్లను మరమ్మతు చేయించి, శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

# అంబేద్కర్ ఆలోచన విధానం పునాదిగా ప్రతీ వ్యవస్థ పనిచేస్తుంది

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** అంబేద్కర్ ఆలోచన విధానం పునాధిగా ప్రతీ వ్యవస్థ పని చేస్తుందని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ కల్పించిన హక్కుల ద్వారానే బీసీ, ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధిలోకి వచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం అంబేద్కర్ ఆశయాల కోసం ప్రయత్నిస్తున్నారని అందరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని సిఐ సత్యనారాయణగౌడ్, ఎస్సై అనిల్ ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చలా సంతోషకరమని, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులకు సామాజిక దృక్పథంతో చల్లటి మంచినీరు అందించడం గొప్ప విషయమన్నారు. మున్ముందు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు లుక్క గంగాధర్, కోశాధికారి తెడ్డు రమేష్, కనక గంగాధర్, సున్నం మోహన్, బద్రి, రాజశేఖర్, గుండోజి రవీందర్, చింత ప్రదీప్, సుంకెట బుచ్చన్న, జగన్, మనోహర్ ప్రజలు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నివారణపై అందరికీ అవగాహన అవసరం

- అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ఎం.భగవాన్‌రెడ్డి.....

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** వేసవి కాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయని అసలు అగ్ని ప్రమాదాల నివారణ కోసం అగ్ని భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహణ అవసరం అని మంచిర్యాల జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం. భగవాన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స ందర్భంగా మంచిర్యాల పరిసర ప్రాంతాలలో వివిధ రకాల సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్న మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో విసిఐ ఆధేశానుసారం అగ్నిప్రమాదాలను నివారించడానికి అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ ఆధ్వర్యంలో వాసవిక్లబ్, యూత్ క్లబ్, వనితాక్లబ్‌లు సత్కరించారు. అంతకు ముందు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ ర ఎస్పాన్స్ ఎమర్జెన్సీ , సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఈ కార్యక్రమంకు ముందు ఎన్నో ఏళ్ళుగా ఎన్నో చోట్ల అగ్నిప్రమాదాలను నివారించడంలో రెస్క్యూ ఆపరేషన్‌లలో ప్రాణాలు కోల్పోయి అమరులైన ఫైర్ సిబ్బందికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహణ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి ఎం.భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ, ఇండ్లలో విద్యుత్ పరికాలు వాడే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని వేసవిలో షాట్‌సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు వహించాలని,




దుకాణాలు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలలో కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంచిర్యాల జిల్లాలో ఎక్కడ అగ్నిప్రమాదాలు జరుగకుండా ముందుజాగ్రత్తగా మీలాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా, పాఠశాలల విద్యార్థుల ద్వారా అవగహణ కల్పించడం జరుగుతుంధని తెలిపారు. అనంతరం వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ అధికారి కొండా చంద్రశేఖర్ మాట్లాడుతూ, మంచిర్యాలతో పాటు రాష్ట్ర,దేశ అంతర్జాతీయ స్థాయిలో వాసవిక్లబ్స్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.రమేష్‌బాబు, వాసవిక్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరి సేవకేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కొంకుముట్టి వెంకటేశ్, పిఆర్‌ఓ పుత్తూరి రమేష్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజియన్ ఛైర్మన్ సిద్దంశెట్టి మధుశ్రీ, రీజియన్ సెక్రటరి సాయివర్ధన్, జిల్లా వికెఎస్‌పి ఇంచార్జి నలుమాసు ప్రవీణ్, జోన్ ఛైర్మన్లు ఇరుకుల్ల సూర్యనారాయణ, కాసం మల్లిఖార్జున్ , వాసవిక్లబ్, వనితాక్లబ్, యూత్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో 135 వ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రజలకు స్వీట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,ముత్తారం మండలాధ్యక్షులు దొడ్డ బాలాజీ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్,ఉప సర్పంచ్ దొంతరవేణ రాకేష్,మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండె రాజేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు యువజన కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి మైనార్టీ ముస్లిం ఉద్యోగుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఆర్జీవన్ లోని ఓసిపి 5 ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మైనారిటీ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్ఫూర్తి సభను నిర్వహించారు. సభలో మూడు తీర్మానా లను ప్రవేశ పెట్టి అ మోదించి, మొదటి తీర్మానంగా ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని స్ఫూర్తిని కొనసాగించాలని,రెండవ తీర్మానంగా. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో పౌర ప్రజా సంఘాలతో కలుపుకొని ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టుకోని పాల్గొనాలని,మూడవ తీర్మానంగా వెనకబడిన వర్గాల కార్మికుల యొక్క హక్కుల కోసం పోరాడాలని తీర్మానించుకోవడం జరిగిందనీ,వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ నుండి హాజరైన ప్రతినిధులు స్ఫూర్తి సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఉద్యోగ సంఘాల నాయకులు సయ్యద్ సోహెల్. కాసిం. ఖాజా. అజీమ్ పాషా,ఆఫ్సర్ పాషా.యాకుబ్ పాషా,ముస్తఫా.ఆఫ్సర్ మొహమ్మద్,కుర్షిద్,బేగ్.ఉస్మాన్,హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మంథని :** మన సమాజం గౌరవంగా బతుకాలన్నదే మహనీయుల ఆలోచన అని, ఆనాడు ఆ ఆలోచన చేసిన మహాత్మాజ్యోతిరావు పూలేను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలో అంబేద్కర్‌నగర్, ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి వరకు మహనీయుల చరిత్రను తెలుసుకోమో అప్పటి వరకు చరిత్రను సృష్టించలేమన్నారు. 199 సంవత్సరాల క్రితం మనకోసం ఆలోచించి అవమానపడి చనిపోయిన మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మహనీయులు ఎప్పటి వరకు సమాజంకు తెలియదో అప్పటి వరకు గౌరవించబడమని అర్థం అయిందని, ఆ అవమానం నుంచి ఉద్భవించిందే ఈ మహనీయుల దీక్ష అని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బన్నెచెరువు నుంచి నీళ్లు అంబేద్కర్‌కు తీసుకువచ్చి, మూడేళ్ల కాలంలో చుక్కనీరు రాకుండా చేశారన్నారు. రాజ్యాంగంలో పదేండ్ల వరకు అందరు సమానం కావాలని ఉంటే 75ఏండ్ల తర్వాత కూడా ఇండ్లు, పెన్షన్ ఇచ్చినం ఎమ్మెల్యే చెప్పుకోవడం ఎంత అవమానమో అని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఇబ్బందులు ఎదురైనా సమాజం చైతన్యం మేలు కొలుపుకు తాము పోరాటం చేస్తామని, అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే తమకు ఆదర్శమని, ఆ దిశగానే పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దీక్షాపరులను స్థానిక నాయకులు పూలతో అభిషేకం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్,నాయకులు ఆకుల రాజబాపు,పుప్పాల తిరుపతి,ఎరుకల రవి,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మంథని :** మంథని పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని, అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం, మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సమర్థమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ పార్టీ సీనియర్ నాయకులు,గుండవీణ స్వామి కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సీనియర్ నాయకులు గుండవీణ స్వామి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం సమాజానికి మార్గదర్శకమని,ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు గుండవేణ స్వామి,పోల్దాసరి రాజయ్య,భూపెల్లి ప్రసాద్,నర్ల శ్రీనివాస్,ఎండి షబ్బీర్, ఇందారం రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రేపు కరువు వస్తే కారణం రేవంత్ రెడ్డే

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో కరువు వస్తే, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీయే కారణమవుతారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జగిత్యాలలోని బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం చేసిన అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోవాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని, కానీ ఆ దిశగా రేవంత్ ప్రభుత్వానికి చొరవ లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మేడిగడ్డ ప్రాజెక్టును పునరుద్ధరించుకోవడం ఒక్కటే మార్గమని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఆ పనులు పూర్తి చేయాలని సూచించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే కేసీఆర్‌ను దోషిగా చూపారని, కానీ ఆయన తెలంగాణ పునర్నిర్మాణానికి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఇప్పటికే మూడు వ్యవసాయ కాలాలు గడిచిపోయాయని, మేడిగడ్డ పునరుద్ధరణ వీలైనంత త్వరగా చేపట్టకపోతే రైతులకు నష్టం తప్పదన్నారు.కేసీఆర్ తో ప్రయాణం నాకు రాజకీయంగా నూతన అధ్యాయమన్నారు.రేవంత్ రెడ్డి పోవాలి అనే భావన ప్రజల్లో వచ్చిందన్నారు.జగిత్యాల సభతో కెసిఆర్ జైత్ర యాత్ర మళ్ళీ మొదలవుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు.తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

### గ్రామ రూపురేఖలు మారుస్తున్న సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామమే దేవాలయమని, పారిశుద్ధ్యమే పరమావధి అని నమ్మిన ఆ గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం తన వినూత్న ఆలోచనలతో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుడుతూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో ముఖ్యంగా గత కొన్నేళ్లుగా అధ్వానంగా ఉన్న గ్రామ పరిసరాలను, పలు వీధుల్లోని రోడ్లు, ఎస్సారెస్పీ కెనాల్ కాలువలను ప్రక్షాళన చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఎస్ఆర్ఎస్పీకెనాల్ కాలువలో గత కొంతకాలంగా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడం, మట్టి ఇతర వ్యర్థాలతో దోమల బెడద పెరగడమే కాకుండా, దుర్వాసనతో గ్రామస్థులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్, ప్రత్యేక చొరవ తీసుకుని జెసిబి సహాయంతో కాలువలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగింపజేశారు. దీంతో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ నీళ్లు వచ్చిన కాలువ స్వచ్ఛంగా ప్రవహించడంతో అటు రైతులకు, ఇటు గ్రామ ప్రజలకు ఎంతో ఊరట కలగనుంది.రహదారి ఏర్పాటుపై గ్రామస్థుల హర్షం: ఎస్సారెస్పీ కెనాల్ కాలువ గ్రామానికి ఆనుకొని ఉన్నకాలువ గట్టు వెంబడి పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి నడిచేందుకు కూడా వీలు లేకుండా ప్రయాణానికి ఆటంకంగా ఉం డేది. పిచ్చి మొక్కలు తొలగించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ్మస్థుల సహకారం ఉంటే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## గామపంచాయతీ సిబ్బందికి బట్టల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మైదంబండ గ్రామ పంచాయితీ సిబ్బందికి సర్పంచ్ బియ్యాని శివకుమార్, ఉప సర్పంచ్ రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై, పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామ సిబ్బంది విధులకు హాజరయ్యే సమయంలో క్రమశిక్షణతో కూడిన డ్రెస్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. యూనిఫాం ధరించడం వల్ల సిబ్బందికి ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ప్రజల్లో కూడా గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్ రామస్వామి,వార్డు సభ్యులు రేకుంట్ల రాజు, కల్వన శంకర్,దార శంకర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు